# <u>పత్రికా ప్రకటన</u>

తేది.12.07.2017.

# సమాజ భవిష్యత్ దిశా నిర్ధేశకులు యువత, విద్యార్థులే

***పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్...***

క్రొత్తగా విద్యా సంస్థలు ప్రారంభించిన నేపథ్యంలో కళాశాలల్లో ర్యాగింగ్ వికృత చర్యల వలన కలిగే దుష్పరిణామాల గురించి అందరికీ తెలియజేసి సామాజిక స్పృహ కలిగించి తద్వారా విద్యాసంస్థల్లో ఎక్కడా ర్యాగింగ్ దుశ్చర్యలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు గత మూడు రోజులుగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాలల్లో సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కలిగించడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో ది.12.07.2017న బందర్‌రోడ్డు నందు శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్‌పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో మార్పులు చాలా వేగవంతంగా జరుగుతున్నాయని, తదనుగుణంగా మార్పు చెందుతున్న సమాజానికి భవిష్యత్ దిశానిర్ధేశకులు యువత మరియు విద్యార్థులేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం వేరుపడిన తరువాత జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రం అభివృద్ధికి ఇదొక సదావకాశంగా భావించాలన్నారు. నూతన ఆంధ్రప్రదేశ్, నూతన అమరావతి రాజధాని ఏర్పడిన నేపథ్యంలో భవిష్యత్తులో వరల్డ్ క్లాస్ క్యాపిటల్ సిటీగా అభివృద్ధి చెందుతుందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదన్నారు. మహిళలు ముఖ్యంగా యువతులు వారిపై వారికి దృఢ సంకల్పం, ఆత్మ విశ్వాసం కలిగి ఉండి, వారికి ఎదురయ్యే సమస్యలను అధిగమించాలన్నారు. విజయవాడ పోలీస్ శాఖ మహిళలు మరియు యువతుల రక్షణ మరియు భద్రత కొరకు అలాగే వారి సమస్యల పరిష్కారం కోసం **"మహిళా మిత్ర"** మరియు **"మహిళా రక్షక్"**లను ఏర్పాటు చేయడంతో పాటు సామాజిక స్పృహ కలిగించేందుకు ప్రజలను భాగస్వాములుగా చేయడం ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైన పక్షంలో డయల్ 100కు లేదా విజయవాడ సిటీ పోలీస్ మొబైల్ యాప్ **4th Lion**లో ఉన్న ఎస్.ఓ.ఎస్. బటన్ నొక్కడం ద్వారా గాని సమాచారం అందించిన పక్షంలో త్వరిత గతిన సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొందరు మహిళలు మరియు యువతులు తమపేరు బయటకు వస్తే పరువుపోతుందని లేదా ఏదైనా జరుగుతుందనే భయాన్ని విడనాడి ధైర్యంగా సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు చాలా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ర్యాగింగ్‌ను పూర్తిగా రూపుమాపేందుకు ఒక్క పోలీసులే కాకుండా అందరూ కలసి పనిచేయాలని తెలియజేస్తూ, కళాశాలకు వచ్చే జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ధైర్యం చెప్పి వారిలో ఆత్మ విశ్వాసం కలిగించాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వ్యక్తులు ఎవరైనా చట్టపరిధిలో శిక్షార్హులేనని ఆయన ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

ఈ సందర్భంగా యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సిపి గారు సవిరంగా సమాదానాలు తెలియజేసి వాటిని నివృత్తి చేయడం జరిగింది. యాంటీ ర్యాగింగ్‌పై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా జ్ఞాపికలు అందించి వారిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించి అలరించారు.

కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి శ్రీమతి చెన్నుపాటి విద్య గారు సౌత్‌జోన్ ఏసిపి శ్రీ శ్రీనివాసరావు, నార్త్‌జోన్ ఏసిపి శ్రీమతి శ్రావణి, కళాశాల యాజమాన్యం, అద్యాపకులు, విద్యార్థులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ది.12.07.2017న కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలతో పాటు గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో లింగయ్య ఇంజనీరింగ్ కళాశాల, సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రభాస్ కళాశాలలో, ఉయ్యూరు రూరల్ పరిధిలో జ్యోతి పాలిటెక్నిక్ కళాశాల, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చైతన్య జూనియర్ కళాశాల, ఇబ్రహీంపట్నం పోలీస్టేషన్ పరిధిలో ఆర్.కె. ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సమావేశాలు నిర్వహించగా సంబంధిత ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, మహిళా మిత్ర కమిటీ సభ్యులు, ఆయా కళాశాలల యాజమాన్యాలు, అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.**

-- xx --